# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 7 జనవరి 2025





## ప్రజా గొంతుకగా నేటి దినపత్రిక సూర్య
## సిఐ ఎం.రవీందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:వార్త ప్రపంచంలో నేటి దినపత్రిక సూర్య ప్రజల గొంతుకగా నిలుస్తోందని బొల్లారం సీఐ ఎం.రవీందర్ రెడ్డి ప్రశంసించారు.ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య జర్నలిస్ట్ యు.చంద్రశేఖర్ తో కలిసి సీఐ ఎం.రవీందర్ రెడ్డి 2025 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... పత్రిక ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య జర్నలిస్ట్ చంద్రశేఖర్ సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, ఎస్ఐ దశరథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కల్హేర్ మండల పరిధిలోని మాసాన్ పల్లి గ్రామ నివాసి మాయికోటి సిద్దప్ప సీఎంఆర్ఎఫ్ చెక్కు 32000 రూ మరియు నిజాంపేట్ మండల గ్రామ ఆప్తులు సాయిలు సీఎంఆర్ఎఫ్ చెక్కును 41000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగా రెడ్డి రథకిషన్ సెట్ రమేష్ చౌహాన్ రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంట్లో సర్వే వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
## జిల్లా ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:-జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే పగడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులను ఆదేశించారు .సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రధాన్యాతా క్రమం లో మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాలలో జరుగుతున్న సర్వే పైన మండల ఆధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు . అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్ హౌసింగ్ పీడీ. చలపతి, జెడ్పి సీఈవో జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్...నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో.. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మూడు విడతల్లో లబ్ధిదారుడికి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డి ఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## వెల్మకన్న గ్రామ ఉపాధి హామీ పనుల గ్రామ సభ సమావేశం

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలకు 2023-2024 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో జరిగిన పనులకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ పనులను ప్రతి వారం ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని , వారికి రావలసిన పేమెంట్ లలో టెక్నికల్ సమస్యలు ఉన్నాయని అవి త్వరగా తీర్చి సకాలంలో పేమెంట్ లను ఇప్పించాలని ఉపాది హామీ కూలీలు ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ హిరాలాలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, డి ఆర్ పి బాలకృష్ణ ,ఏ పీ ఓ పుణ్యరాజు, టెక్నికల్ అసిస్టెంట్ హీరోలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య, పి హెచ్ సి డా.శివకుమార్, కారోబార్ కైల నాగభూషణం, మాజీ వార్డ్ సభ్యులు, ఏ ఎన్ ఎం లు, అంగన్ వాడీ టీచర్ లు, ఉపాది హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలు సద్వినియం చేసుకోవాలి : ప్రిన్సిపాల్ రవీందర్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశలకు దరఖాస్తు చేసుకోవాలని :ప్రిన్సిపాల్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్య సంవత్సరానికి 6వ తరగతిలో 100సీట్లు,7వ తరగతి నుండి 10వ తరగతులలో ఖాళీగా వున్న సీట్ల కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ ఒక ప్రకటనలో తెలపడం జసరిగింది.జనవరి 6వ తేది నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్లైన్ లో htt:/telanganams.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలపడం జరిగింది.ఓసీ విద్యార్థులకు 200/రూపాయలు రుసుము,BC,SC,ST,PHC మరియు EWS విద్యార్థులకు 125/రుయాలు.దరఖాస్తు చేసుకున్న వారికీ ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించడం జసరుగుతుంది.6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10-00గంటల నుండి మధ్యాహ్నం 12-00 వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2-00గంటల నుండి 4-00గంటల వరకు ఉంటుంది అని తెలపడం జరిగింది.కావున మండల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది.




## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాబంధువుగా మారింది :హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఇచ్చిన మాట ప్రకారం రైతుల పట్ల బంధువుగా మారి రైతుబంధు సకాలంలో అందిస్తే దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాబంధువుగా మారిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిప్పులు చెరిగారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేలు బిచ్చం అన్నారు మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటని, నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి, ముష్టి వేస్తున్నవా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తానని వరంగల్ సభలో రాహుల్గాంధీ చెప్పారని, తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే ఇప్పుడు రాహుల్గాంధీ ఎక్కడున్నారని,రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వరంగల్ కు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే హామీలకు కోతపెడుతూ రేవంత్రెడ్డి రాబందులా మారాడని ఆరోపించారు.కాంగ్రెస్ అంటేనే మోసం,దగా, నయవంచన అని మరోసారి రుజువైందని దుయ్యబట్టారు.రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే తెలంగాణ రైతులను నిలువునా వంచించడమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని, ఈద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరని విమర్శించారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతుందని యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు రేవంత్ సర్కార్ కోత పెట్టిందని ఆరోపించారు. మొన్నటివరకు రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా పంట సాగు చేసిన భూమికి మాత్రమే రైతు భరోసా ఇస్తామని బహిరంగంగా ప్రకటించి, ఇప్పుడు రేవంత్ సాగు యోగ్యమైన భూమికి ఇస్తామని చెప్తున్నాడని విమర్శించారు. మొదట చెప్పినట్టుగా పంటలు సాగు చేసిన భూమికి మాత్రమే ఇస్తారా? లేక సాగు ఆమోదయోగ్యమైన భూమికి ఇస్తారా? ఇందులోనూ కోత పెడతారా ఎప్పటికీ తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించదన్నారు. పథకాల అమలులో కాంగ్రెస్ సర్కారు కోతలు పెడుతుండటం, పూటకో మాట మాట్లాడుతుండటంతో ఇటువంటి అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ఒకవేళ రేవంత్రెడ్డి సర్కారు మళ్లీ మాట తప్పి,సాగు యోగ్యమైన భూమికి కాకుండా కేవలం పంట సాగు చేసిన భూమికి మాత్రమే ఇస్తే, భారీ విస్తీర్ణంలో భూమికి రైతుభరోసా కోత పడటం ఖాయమన్నారు. సాగు చేసిన భూమికి మాత్రమే రైతుభరోసా ఇస్తే, ఈ యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు కోత పడటం ఖాయమని, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని కాంగ్రెస్ సర్కారు ధమన నీతిని ఎండగట్టాలని హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిద్దిపేట యోగ టీచర్లకు రాందేవ్ బాబా ఆశీస్సులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కు చెందిన యోగా టీచర్లకు స్వామి రాందేవ్ బాబా ఆశీస్సులు అందజేశారు. హరిద్వార్ లోని పతంజలి యోగ పీఠంలో రాష్ట్రీయ కార్యకరణి సమావేశ శిబిరం పతంజలి పీఠ్,హరిద్వార్ నందు 01 జనవరి 2025 నుండి 05 జనవరి 2025 వరకు నిర్వహించారు . ఈ సమావేశం లో సిద్దిపేట జిల్లా భారత స్వాభిమాన్ ట్రస్ట్ యువ భారత్ ప్రభారి బూనాద్రి కిషన్ మరియు బచ్చల అభిషేక్ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి రాందేవ్ బాబా ఆశీస్సులు అందించి ప్రశంసించారు. యోగ ఫలాలను అందరికీ అందించాలని సూచించారు. గ్రామ గ్రామాల్లో యోగాను విస్తరించాలని తెలిపారు. భారత స్వాభిమానం ట్రస్ట్ సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి రాములు, పతంజలి యోగ సమితి చీఫ్ పాట్రన్ అయిత అంజయ్య , వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగా గురువుల తోట సతీష్ ,సంధ్య, పతంజలి సభ్యులు స్వామి , పల్లె సురేష్ , నర్సింలు ,బసవరాజ్ కుమార్ తదితరులు అభినందించారు.

## మండల స్థాయి విద్యా - సాంస్కృతిక సంబరాలలో పాల్గొన్న దుబ్బాక శాఃసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ఆర్సీ/అక్బర్ పేట భుంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల స్థాయిలో నిర్వహించిన విద్యా సాంస్కృతిక సంబరాలకు సోమవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన విద్యా సాంస్కృతిక సంబరాలను విజయవంతంగా నిర్వహించుకోవడం అభినందించదగ్గ విషయం అని విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాల పైన కూడా శ్రద్ధ పెట్టే విధంగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బందిని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు అనేక అంశాల పైన దృష్టి సారించి మన నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని చిన్నతనం నుండే అనేక కళల పైన వారు శ్రద్ధాసక్తులు చూపెట్టే విధంగా తల్లిదండ్రులు బోధన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజా ప్రతినిధులు వివిధ విద్యాసంస్థల బోధన సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో 16 మెడల్స్ సాధించిన..

### శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు



నంగునూర్ మేజర్ న్యూస్: హన్మకొండ జిల్లా పరకాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంగునూరు శాంతినికేతన్ స్కూల్ విశేష ప్రతిభ కనబరిచి 16 మోడల్స్ ను సొంతం చేసుకున్నారని ఎంఈఓ దేశి రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో ఐదు బంగారు, ఐదువెండి, ఆరు కాంస్య పతకాలు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. చిల్డ్రన్ కట ఈవెంట్ లో సాధించిన పతకాలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ ను సోమవారరం ఎంఈఓ దేశిరెడ్డి విద్యార్థులకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరక దారుధ్యానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో బాలికలు కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని గుర్తు చేశారు. విద్యార్థులు కరాటేలో రాణించేలా కృషిచేసిన కరాటే ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మోర అంజయ్య, కరెస్పాండంట్ మోర లావణ్య కరాటే టీచర్స్ భూక్యా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట్ , రాజుపేట్ సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ , రాజుపేట్ సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ఏఈ సాయికుమార్ తెలిపారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 కెవి/ 11 కెవి లైన్లకు చెందిన విద్యుత్ మ-రమ్మత్తుల పనులు జరుగుతున్నందున నేడు మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏ ఈ తో పాటు లైన్మెన్ శివకుమార్, గుడ్డంల వెంకటేష్ ఉన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం డిమాండ్

సిద్దిపేట:మేజర్ న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట పాత బస్టాండ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు వెంటనే ఆరు వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని గత పన్నెండు నెలల నుండి ఆపేసిన రెండు వేల రూపాయలను కూడా కలిపి జనవరి నెలలో మొత్తం తమకు అందించాలని డిమాండ్ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన భార్యా,భర్తలైన ఇద్దరు దివ్యాంగులు సైతం ఎంతో మంది ఉన్నారని వారు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రతి నెల ఒకటో తేదీ నుండి ఐదో తేదీ లోపు పెరిగిన పెన్షన్ తమకు అందేలా చూడాలని కోరారు. దివ్యాంగులకు గతంలోనే బస్సు పాస్ లో హాఫ్ టికెట్ ఉండేదని దానిని కూడా తీసేసి దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. 2016 సెక్షన్ 92ను పటిష్టంగా అమలు చేసి ఇల్లు లేని నిరుపేద దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు అందించాలని అలాగే స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేద దివ్యాంగులకు ఇంటి నిర్మాణం చేయించాలని కోరారు. బ్యాంక్ బ్లాక్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని దివ్యాంగుల రాష్ట్ర కార్పొరేషన్ ముత్తినేని వీరయ్య ప్రతినెల ఒక జిల్లాకు వెళ్లి




దివ్యాంగుల సాధక,బాధలు తెలుసుకోవాలని కోరారు. దివ్యాంగులపై దాడులు జరుగుతున్నాయని ప్రతి పోలీస్ స్టేషన్లో తాము పెట్టే కేసులు క్షుణ్ణంగా పరిశీలించి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట సురేష్,దుబ్బాక టౌన్ ప్రెసిడెంట్ గడ్డమీది లక్ష్మణ్,దుబ్బాక డివిజన్ అధ్యక్షులు వెంకటేష్,దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు పిట్ల బాబు,లచ్చపేట రాకేష్,మహిళా అధ్యక్షురాలు గొడుగు స్వరూప, ఉపాధ్యక్షురాలు సంతోష,నర్సింలు,సువర్ణ,ప్రధాన కార్యదర్శి రాజేష్, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్: కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయంలో 2011 -12 వ సంవత్సరంలో పదవ తరగతి విద్య ను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 12 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయ బృందంతోపాటు పాఠశాల యాజమాన్యాన్ని ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులతో మరియు తోటి విద్యార్థులతో పాఠశాలలో చిన్ననాటి అనుభూతులను పంచుకుంటూ విద్యార్థులు ఆనందంగా గడిపారు కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య బృందం అనురాధ ,యాదగిరి ఆంజనేయులు ఉపాధ్యాయులు ఎండి పాషా ,గణేష్ ,శ్రీనివాస్,శేఖర్ విద్యార్థులు లక్ష్మణ్, రాజు నరేష్ షోయాబ్ ,శృతి ,రేఖ తదితరులు పాల్గొన్నారు

## విద్యా - సాంస్కృతిక సంబరాలలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి - విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తా - స్పోర్ట్స్ కిట్స్ ను అందించడం - గురువులు బోధించిన అంశాలను పాటించాలి**
**- భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలి - 15 లక్షలతో కంప్యూటర్ శిక్షణ - ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**



అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ (నగరం) లో నిర్వహించిన మండల స్థాయి విద్య-సాంస్కృతిక సంబరాలలో సోమవారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం మొదలెన రంగాలలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. పోతారెడ్డి పేట గ్రామంలో ఇటీవల సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా 15 లక్షల రూపాయలతో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడా రంగానికి సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్ ను చెరుకు ముత్తం రెడ్డి కిసాన్ సేవా సమితి నుండి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న అంశాలను పాటిస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలనీ కోరారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల పైననే ఉందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను చూసి వారిని అభినందించారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, పేడూరి దయాకర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, భూంపల్లి భీమ్ రావు, పుదోజి ప్రభాకర్ చారి, ఉత్తమ్ నరేష్, తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, భాస్కర్, మిద్దేల స్వామి, పంచమి గణేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట , మేజర్ న్యూస్: మండలంలోని గుడికందుల గ్రామంలో 25 లక్షల సీసీ రోడ్డు పనులను సోమవారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రాంపూర్ గ్రామం లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు నీటి సమస్య మరియు ప్రహరీగోడ,డ్రైనేజీ పలు సమస్యలు తెలపగా వెంటనే సానుకూలంగా స్పందించారు. నీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసికెళ్ళి తొందరలోనే మిగతా సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 15,000 ఇవ్వాల్సిందే

**- రైతు భరోసా పై మాట తప్పిన రేవంత్ కు భంగపాటు తప్పదు.**
**- గుర్రాలగొంది గ్రామంలో రేవంత్ రెడ్డి సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు.**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:అధికారంలోకి రాకముందు రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరానికి 15000 ఇస్తానని చెప్పి, ఇప్పుడు మాట మార్చి 12000 మాత్రమే ఇస్తానన్న రేవంత్ రెడ్డికి రైతుల భంగపాటు తప్పదని గుర్రాలగుంది గ్రామ రైతులు హెచ్చరించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణ రావు పేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కోనయ్య గారి ఎల్లం, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శాతరాజు పల్లి ఆంజనేయులు ల ఆధ్వర్యంలో గ్రామ రైతులు సిద్దిపేట - సిరిసిల్ల రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇప్పటికే ఒక్క పంటకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు సంవత్సరానికి 12000 రూపాయల రైతుబరోసా ఇస్తానని మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి హరీష్, గ్రామ నాయకులు నవీన్, రవీందర్, నాగరాజు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపూర్ మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రాఘవాపూర్ మాజీ సర్పంచ్ మన్నే యాదగిరి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. కాగ ఆయన బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు గా బీజేపీ పార్టీ లో అనేక సంవత్సరాలనుండి సేవలు అందించారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి హరీష్ రావ్, బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావ్, సిద్దిపేట రూరల్ మండల మాజీ ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, తాజా మాజీ సర్పంచ్ లు, రాఘవాపూర్ సీనియర్ నాయకులు ఉప్పరపల్లి సత్యం గౌడ్, అశోక్ గౌడ్ ,భరిగల నర్సింలు,గ్రామ తాజా, మాజీ ఏర్వ రమేష్,గ్రామ నాయకులు తదితరులు సంతాపం తెలిపారు.

## చిప్పలుతుర్తి సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం

కౌడిపల్లి / నర్సాపూర్ మేజర్ న్యూస్: నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పలుతుర్తి సబ్ స్టేషన్ పరిధిలోగల మూసాపేట్, జక్కపల్లి, ఇబ్రహీం బాగ్, ఆత్మ పూర్, గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని నర్సాపూర్ ఏడి రమణారెడ్డి తెలిపారు. సోమవారం నాడు కౌడిపల్లి సబ్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 కెవి/ 11 కెవి లైన్లకు చెందిన విద్యుత్ మరమ్మత్తుల పనులు జరుగుతున్నందున నేడు మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని



తెలిపారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏ ఈ సాయికుమార్ తో పాటు లైన్మెన్ శివకుమార్, గుడ్డంల వెంకటేష్ ఉన్నారు.

# పటాన్ చెరు లో ఈనెల 8న టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర సమావేశం

✦ టిఆర్ఎస్ఏంఎ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు,రాష్ట్ర కోశాధికారి పి రాఘవేందర్ రెడ్డి ✦ ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్



పటాన్ చెరు మేజర్ న్యూస్.... ఈనెల 8న పటాన్ చెరు లో తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ స్కూల్స్ అసోసియేషన్ (టిఆర్ఎస్ఎంఎ) ట్రస్మా ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా వస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు, కోశాధికారి పి రాఘవేందర్ రెడ్డిలు వెల్లడించారు.సోమవారము పటాన్ చెరు పట్టణంలోని వి ఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతు డిసెంబర్ 29వ తేదీన ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశం, మంత్రుల సమక్షంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై చర్చించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఈ సమావేశం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీలు తదితర విషయాలను చర్చించనున్నట్టు చెప్పారు.తమ సంఘంలో ఐదువేల మంది సభ్యులు ప్రైవేట్ స్కూళ్ల నుంచి సభ్యులుగా ఉన్నారని,దాదాపు 11 వేల స్కూలు ఉన్నాయని చెప్పారు.దాదాపు 35 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు స్కూల్లోనే చదువుతున్నారని తెలిపారు.ప్రతి విద్యార్థికి ప్రభుత్వము రూపాయలు ఒక లక్ష 20 వేలు ఖర్చు చేస్తున్నదని, కానీ ప్రయివేట్ స్కూల్స్ యావరేజ్ గా రూ. 20-25 వేలు ఫీజు మాత్రమే తీసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్నదని వివరించారు. రాష్ట్రం లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసేందుకు ప్రభుత్వం తో కలిసి ముందుకు వెళ్తామన్నారు. మా స్కూల్స్ కి వస్తున్న సమస్యలు, ఇతర అంశాలు ఈ సమావేశం లో చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఆ సంఘం ప్రతినిధులు జనార్దన్ రెడ్డి, విలియమ్స్, ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల మరియు కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నూతన 108 అంబులెన్స్ ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆసుపత్రి ఆవరణలో మొత్తం చుట్టూ తిరిగి మరియు రోగుల రూమ్ లోకి వెళ్లి వారి ఆరోగ్యం క్షేమాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం పట్ల ఎంతో శ్రద్ధతో ప్రతి ఒక్క పేదవాడికి మంచి వైద్యం అందించాలని ఒక గొప్ప సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకెళు





తుందని అన్నారు అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బందులకు గ్రామాల నుండి అమాయకమైన ప్రజలు ఆసుపత్రికి వస్తా ఉంటారు కావున వారిని మీరు వారిని ప్రేమతో పలకరించి వారికి సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి మహేశ్వర్ సెట్ సల్మాన్, జ్ఞానేశ్వర్, విఠల్ రావు,పీరప్ప మాజీ ఎంపీటీసీ, శభాష్, సాయిలు, లక్ష్మయ్య, అనంత్ రెడ్డి,శుభాష్,జైరాజ్,తదితర ముఖ్యనాయకులు మరియు ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బందులు మరియు 108 సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,సూచనల ప్రకారం, ప్రత్యేక సవరణ 2025 లో భాగంగా, మెదక్ జిల్లా పరిధిలోని 34-మెదక్, 37-నర్సాపూర్ , అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాలను రాహుల్ రాజ్ ., జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఈ రోజు (06.01.2025) విడుదల చేశారు.34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 278 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని,1,04917 మంది పురుషులు, 1,15987 మంది మహిళలు, 04 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 220908 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 9 మంది పురుషులు, 1 మహిళ ఎన్ఆర్ఐ ఓటర్లు.10 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లలో 87 మంది పురుషులు, 2 మహిళలు కలిపి 89 మంది ఉన్నారు.37-నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని 1,11611 మంది పురుషులు, 118701 మంది మహిళలు, 05 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,30317 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో( 1) మంది పురుషులు ఎన్ఆర్ఐ ఓటరు ఉండగా, సర్వీస్ ఓటర్లలో 36 మంది పురుషులు, 02 మహిళలు కలిపి 38 మంది ఉన్నారు.మొత్తం జిల్లావారీగా 216528 మంది పురుషులు, 234688 మంది మహిళలు, 09 మంది థర్డ్ జెండర్ కలిపి 451225 సాధారణ ఓటర్లు ఉన్నారు.వీరిలో 10 మంది పురుషులు, 1 మహిళ కలిపి 11 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 123 మంది పురుషులు, 04 మహిళలు కలిపి 127 మంది ఉన్నారు.జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ఈ ఆర్ ఓ కార్యాలయాల్లో, ఏ ఈ ఆర్ ఓ తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి %ఌ% కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు.ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని, ఏవైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్సైట్ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

## బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

### దర్నాలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిద్ధిపేట రామాయంపేట హైవే రోడ్ దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామ చౌరస్తాలో సోమవారం రోజున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎన్నికల హామీలలో భాగంగా రైతుబంధు పథకానికి కోత పెట్టడం సరికాదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకొని రైతులకు ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున రైతుబంధును అందించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరపున మరొక ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బూటకపు హామీలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హామీలన్నీ మర్చిపోయి రైతాంగాన్ని మోసం చేయడం భావ్యం కాదన్నారు. ఉద్యమాలు బిఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచి రైతులు అందరితో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడే ఎండగడుతూ హామీలన్నీ అమలయేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే ను కార్యకర్తలను నాయకులను పోలీస్ లు అడ్డుకోవడం జరిగింది. అరెస్టులకు కేసులకు భయపడే ప్రసక్తే లేదని రాష్ట్ర రైతంగానికి మంచి జరిగే వరకు మా వంతు పోరాటం నిర్వహిస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## నిజాంపేటలో 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా 108 అంబులెన్స్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనేప్రతి మండలానికి ఒక 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో బ్రహ్మాండంగా నిజాంపేట,రామయంపేట మండలాలను మరింత అభివృద్ధిపదంలో నడిపిస్తామన్నారు. అనంతరం నస్కల్ గ్రామానికి చెందిన వార్త జర్నలిస్టు పాతూరి నర్సింలు గౌడ్, అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరమార్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వై వెంకటేశం,మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,అబ్బా రెడ్డి, మోహన్ రెడ్డి, లింగం గౌడ్, లాలా గౌడ్,బాజా రమేష్ గుమ్ముల అజయ్,యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, వినోద్,సూర్య నాయక్,శ్రీనివాస్ నాయక్, మధుసూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్,నాగరాజు, సూరా రాములు, మ్యాదరి రాజు, లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో 40 మంది జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలను పంపిణీ

## మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో 40 మంది జర్నలిస్టులకు సోమవారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు పొందుతున్న జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో చెప్పానన్నారు. హుస్నాబాదులో ఇండ్లు స్థలాలు రాని జర్నలిస్టుల సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఇతర మండలాల్లో ఉన్న జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఆర్డీవో ఇతర అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. నేను ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అక్కడి ప్రజా ప్రతినిధులు , అధికారుల సహకారంతో జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో నాతో పాటు మీకు బాధ్యత ఉందని, ప్రజా సమస్యలు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ ఐలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిట్టల తిరుపతి, సీనియర్ జర్నలిస్టులు కొండా రవీందర్ నన్నె అజయ్, చల్ల రాజు, వరయోగుల మురళీధర్ స్వామి, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నీలకంఠ సమాజం నూతన కార్యవర్గం

### ఎన్నికైన సభ్యులను శాలువా తో సన్మానం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్:నిన్నటి రోజున దుబ్బాక మండల కేంద్రంలో నీలకంఠ సమాజం నూతన పాలకవర్గం ఆదివారం రోజున జరిగినాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారిని సోమవారం రోజున నీలకంఠ సంఘంలో శాలువాతో సన్మానించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. నీలకంఠ సమాజం కోసం కచ్చితంగా రాబోయే రోజుల్లో అభివృద్ధి విషయంలో అందరితో కలిసి పని చేద్దాం అని ఎమ్మెల్యే నూతన పాలకవర్గానికి చెప్పడం జరిగింది అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని నూతన పాలకవర్గం శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో నీలకంఠ సమాజం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సోమవారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ లో ఏలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు మరియు మనకు ఏ అవసరం ఉన్న మన తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మనకు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మరియు హాస్పిటల్ లో వైద్యాలు ప్రజలకు మంచి వైద్యం అందించాలని యెట్టి పరిస్థితుల్లోనూ అయినంత వరకు ఈ హాస్పిటల్లోనే వైద్యం అందించాలని ఒకవేళ ఇక్కడ కానీ యెడల వేరే హాస్పిటల్లో గాని ప్రైవేట్ హాస్పిటల్ లో గాని రిఫర్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హాస్పిటల్ వైద్య సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి హాస్పిటల్ సుపరిండెంట్ రమేష్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్,వివేకానంద కౌన్సిలర్, తహేర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,శంకర్ ముదిరాజ్,వెంకట్ రావు గారు,జ్ఞానోభారావు పాటిల్, దిల్ దర్ ఖాన్ సాబ్,అమృత్,అర్జున్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు, మరియు హాస్పిటల్ వైద్యుల బృందం మరియు హాస్పిటల్ వైద్య సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.




# ఎంఎన్ఆర్ స్కూల్ బస్సు కు ఢీకొన్న వ్యక్తికి తీవ్ర గాయాలు




పుల్కల్ మేజర్ న్యూస్‌బీ మండల పరిధిలోని మిన్పూర్ గ్రామ శివారులో సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పుల్కల్ మండలం ముది మాణిక్యం చౌరస్తా వద్ద ఎంఎన్ఆం స్కూల్ బస్సు,బస్సు నంబర్ TS 15 UC7262 మిన్పూర్ వైపు నుండి పుల్కల్ వస్తున్నది అదే సమయంలో ద్విచక్ర వాహనం బైకు నంబర్ AP 23 AW 2241 పుల్కల్ వైపు నుంచి మిన్పూర్ వైపు వెళుతు ఎదురుగా ఉన్న బస్సుకు టక్కురు ఇవ్వగా బైక్ మీద ఉన్న ప్రకాష్ తండ్రి సంగ్య 35 సంవత్సరాలు గ్రామం మిన్పూర్ తండా చేతికి కాళ్లకు మరియు తల దగ్గర తీవ్రరక్త గాయాలైనాయి. వెంటనే చికిత్స కోసం 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది .

# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అక్షయ క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణం లోని ఏరియా ఆసుపత్రిలో సోమవారం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సునీత స్వామిదాస్ ఏర్పాటు చేసిన అక్షయ క్యాంటీన్ ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలను ఇచ్చి అనేకమంది మహిళలకు ఉపాధి మరియు వ్యాపారం కలిగించే విధంగా ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడి వారితో సరి సమానంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి రిబ్బన్ కట్ చేసి క్యాంటీన్ ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు హనుమా%శీ%డ్లు,రాజేష్ చౌహన్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం, మాజిద్,నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తాహెర్ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి ,ముంతాజ్ సెట్ ,ముదిరాజ్ శంకర్ కట్టకింది సంజీవ రెడ్డి, జ్ఞానోబారావు పాటిల్, మాజీ సర్పంచ్ గుండే రావు పాటిల్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రాం రెడ్డి,కృష్ణ ఎస్సీ సెల్ నాయకులు నర్సింలు అర్జున్ మాజీ ఎంపీటీసీ బండారి సాయిలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కి టిఆర్ఎస్ నాయకుల సన్మానం



రామాయంపేట మేజర్ న్యూస్ మెదక్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి కి పలువురు ఆ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పాక్స్ చైర్మన్ బాదే చంద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల యాదగిరి,చింతల రాములు , శ్రీకాంత్ సాగర్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు దొమ్మాట శ్రావణ్ గౌడ్ ఉన్నారు.

# బస్తి దర్శన్ కార్యక్రమం భాగంగా మల్లికార్జున్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో కాలనీ వాసుల వినత మేరకు ఈరోజు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ ఫైజాన్ తో కలిసి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.కాలనీ లో ఉన్న మెయిన్ రోడ్ లో సీసీ రోడ్,పలు ఇంటర్నల్ రోడ్స్,పలు రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్స్ కావాలి అని పర్యటనలో సమస్యలు తెలియడంతో త్వరలోనే నూతన ప్రతిపాదన తయారు చేయించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించి,సమస్య పరిష్కరిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే నూతనంగా నిర్మించిన మల్లికార్జున నగర్ పార్క్ చివరిదశలో ఉన్నందుకు త్వరలోనే ఎమ్మెల్యే గారితో ప్రారంభోత్సవం కానున్నది అని కార్పొరేటర్ గారు తెలిపారు.వారితో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి,విట్టల్,బల్ రెడ్డి అరుణ్ సింగ్ శ్రీనివాస్ శ్రీనివాసరావు రామ్మోహన్ కిష్టారెడ్డి కిష్టయ్య బాగయ్య,పెద్ద ఎత్తున మహిళలు,కాలనీ వాసులు,కాలనీ కార్యవర్గ సభ్యులు.



# విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని రెడ్యా నాయక్ తండ స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలో ని రెడ్యా నాయక్ తండ ఉన్నత పాఠశాలలో సోషల్ టాలెంట్ టెస్ట్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోషల్ ఉపాధ్యాయుడిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్, నరేష్, సంతోష్, సంపత్, శ్రీకాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూటకో మాట

**రైతు భరోసా 15 వేల కు బదులు 12 వేల రూపాయలు ఇస్తామనడం పట్ల నిరసన...- తహశీల్దార్ కి వినతి పత్రం అందిస్తున్న - బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,రైతులు**

కోహెడ మేజర్ న్యూస్: మండలం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల తహశీల్దార్ కి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటలకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి 12 వేల రూపాయల ఇస్తామని మాట మార్చడేందని వినతి పత్రం అందజేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఏటా రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరికి 12 వేలే ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసనగా మండలం కేంద్రంలో నిరసన కార్యక్రమాలు రైతులతో కలిసి కాంగ్రెస్ హామీ పై నిరసన మాయ మాటలు చెప్పి రైతన్ననల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చినాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రతి ఒక్క రైతన్నకు ఎకరానికి 15 వేలు చొప్పున రైతు భరోసాను అమలు చేసేవరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగం పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తిప్పారపు శ్రీకాంత్,మాజీ జడ్పీటిసి పొన్నాల లక్ష్మణ్,బిఆర్ఎస్ సీనియర్



నాయకులు గవ్వ వంశిధర్ రెడ్డి,మాజీ సర్పంచులు తోట ఆంజనేయులు,సూతరి కనకయ్య,మాజీ ఎంపిటిసి జాగిరి కుమారస్వామి,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ అబ్దుల్ రహీం,సీనియర్ నాయకులు అన్నబోయిన భిక్షపతి,బబ్బురు శ్రీనివాస్,వేల్పుల లక్ష్మీనారాయణ,జాన్,మంద లింగయ్య,మంకల రమేష్, పొలవేని కుమారస్వామి,వజ్జపల్లి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ వి సైఫొద్దీన్,రైతులు ప్రభాకర్ రెడ్డి,చిగురు వెంకటరెడ్డి,గుడ్ల చంద్రయ్య,కొమ్మిడి సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేడ్కర్ సిద్దాంత సైనికులుగా మారాలి: డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

రామాయంపేట మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావం సామాజిక న్యాయ సిద్దిపేట ప్రచార సైనికులుగా డిబిఎఫ్ కార్యకర్తలు మారాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. సోమవారంనాడు నిజాం పేట మండల కేంద్రము లో డిబిఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగినది.ఈ సమావేశం శంకర్ మాట్లాడుతూ ఆకలి,అవమానాలు లేని మానవ గౌరవంతో జీవించెందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.రాజ్యాంగం ,హక్కులు,చట్టాలు,పథకాల పై అవగహన పెంపొందించుకొని దళిత బహుజనులు వాటిని అందుకుని అమలు చెసుకునే విధంగా మార్చాలన్నారు.గ్రామ,గ్రామ డిబిఎఫ్ కమిటిలను నిర్మాణం చెసి అంబేద్కర్, పూలే మహనీయుల సిద్దాంత పునాదిగా సామాజిక,రాజకీయ కార్యకర్తలను తయారు చెసి నాయకులుగా ఎదిగెందుకు తోడ్పాటు ను అందించాలన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ఎన్నికల హమిని మరిచి దగా చెసిందన్నారు.పాఠశాలలు,అంగన్ వాడి కేంద్రాలను,ఉపాధి హమి పని ప్రదేశాలను,దళిత వాడలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి పరిష్కరానికి ఉద్యమం చెపట్టాలన్నారు. కార్యకర్తలు అంకితబావం,క్రమశిక్షణతో పని చేయాలని మద్యం,మూఢనమ్మకాలంగా దూరంగా వుండాలన్నారు.అంబెద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెం మంత్రి అమిత షాను బర్తరఫ్ చేయాలన్నారు.తుక్కుగూడ ప్రధానొపాధ్యాయుల పై దాడి చేసిన మతొన్మాద దుండగులను కఠినంగా శిక్షించలన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను గడప గడపకు అందించడమె డిబిఎఫ్ ధ్యేయమన్నారు. డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ మాట్లాడుతూ డిబిఎఫ్ అధ్వర్యంలో



ఎస్సీ, ఎస్టీ బిసి కుటుంబాల సర్వే చెస్తున్నామని తద్వరా వారి సమస్యలను గుర్తిస్తున్నామన్నారు.వాటి పరిష్కరానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకస్తామన్నారు. వికాలాంగులు తదితరులకు పెన్షన్ లను పెంచాలని, అంత్యోదయ రెషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చెశారు. సమావేశంలో రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెశారు. లిడిబిఎఫ్ నూతన మండల కమిటి ఎన్నికలి ఈ సమావేశంలో నిజాంపేట డిబిఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.మండల గౌరవ అధ్యక్షుడిగా కొమ్మాట రామస్వామి (నిజాంపేట) అధ్యక్షుడిగా బ్యాగరి చంద్రం(కల్వకుంట్ల) ప్రధాన కార్యదర్శి గా తోటమీది చంద్రం (తిప్పనగుల్ల)ఉపాధ్యక్షులుగా మనుబోతు శ్రీనివాస్ ఎండి యాకోబ్ కార్యదర్శిగా మనుబోతు నరేష్ కోశాధికారిగా రాజు కమిటీ సభ్యులుగా బ్యాగరి రాజు, శ్రీనివాస్, బాలరాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మోయ తుమ్మెద వాగులో అక్రమంగా ఇసుక మాఫియా



కోహెడ మేజర్ న్యూస్: వరికోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మోయ తుమ్మెద వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామస్తులు రాత్రిపూట ఇసుక తరలిస్తున్నారు మోయ తుమ్మెద వాగులో దాదాపు 50 మంది రైతుల బోర్లు ఉంటాయి ఇప్పటికే నీళ్లు అడుగంటి పోయాయి అయినా ఇసుక మాఫియా ఆగడం లేదు మా గ్రామంలో ఎలక్షన్ల టైం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మా గ్రామానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ నాయకులు చాలా మాట్లాడారు కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ఇసుక మాఫియాను ఆఫ్ చేస్తామని మాట ఇచ్చారు.కానీ సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఇసుక మాఫియాను అరికట్టలేకపోతున్నారు గతంలో బిఆర్ఎస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసింది మరి ఇప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ఏ కదా ఎందుకు బందు చేయలేకపోతున్నారు దయచేసి రైతుల కష్టాలు అర్థం చేసుకొని తక్షణమే మంత్రి దృష్టి తీసుకెళ్లాలని ఉన్నత అధికారులను ఆదేశించి ఇసుక మాఫియా అరికట్టాలి పర్మిషన్ లేకుండా ఇసుక తీస్తున్నారు అరికట్టకపోతే రైతుల పక్షాన తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని తిరుపతి గౌడ్,సంది శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ యామరాజు,మమ్మద్ రబ్బాని,సంధి రాజిరెడ్డి,బోయిని రాములు,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల తిరుపతిరెడ్డి,మేడిపల్లి మహేందర్,కల్లేపల్లి నరేష్,కీసరి అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ విరప్ప కుటుంబానికి భరోసా

**- 1,45,000 రూపాయలు బాధిత కుటుంబానికి సహాయం**

రేగోడు మేజర్ న్యూస్: హెడ్ కానిస్టేబుల్ వీరప్ప కుటుంబానికి 1992 కానిస్టేబుల్ బ్యాచ్మెంట్స్ సోమవారం రేగోడు లోని దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ: 1 లక్ష45 వెయ్యిల రూపాయల చెక్కును తోటి ఉద్యోగస్తులు ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి హెడ్ కానిస్టేబుల్ రాములు, రవిందర్ రెడ్డి, రఘునాథ్ సింఘ్, రవి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



# తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సర నూతన క్యాలెండర్.. డైరీ నీ సోమవారం సాయంత్రం మండల విద్యాధికారి వెంకటేశం చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ జాతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పంచ పరివర్తనను క్యాలెండర్లో ప్రచురించడం జరిగిందని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ విట్టల్ విజయ్ కుమార్.. తపస్ మండల ప్రధాన కార్యదర్శి కాన్షీరామ్ జాదవ్.. ఉపాధ్యాయులు సుధీర్ రాధిక భారతి ప్రవీణ్ కుమార్ అనిత అశ్విని మారుతి సిద్ధిరాములు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపాల్ డాక్టర్ శారద




దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్:దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో 5వ తరగతిలో ప్రవేశాలకు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శారద ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనఫైడ్ కులం ఆదాయం నివాసం ఆధార్ కార్డు ఫోటోలతో మీ సేవలో 100 రూపాయల రుసుము చెల్లించి వచ్చే నెల 01.ఫిబ్రవరి.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.టిజిఎస్ డబ్ల్యుఆర్ఐఎస్ ఎంజేపిటిబి సిడబ్ల్యుఆర్ఐఈఎస్ టిటిడబ్ల్యుఆర్ఐఈఎస్ టిఆర్ఈఐఎస్ సంస్థల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష 23. ఫిబ్రవరి.2025 న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. https://tgcet.cgg.gov.in.

# వివేకానంద విద్యాలయంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



రామాయంపేట మేజర్ న్యూస్ :రామాయంపేట పట్టణంలోని స్థానిక వివేకానంద విద్యాలయంలో సోమవారం నాడు సురేఖ హాస్పిటల్, కొంపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ సౌజన్య వారి సిబ్బందితో కలిసి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు, డయాబెటిస్, రక్తపోటు వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన చికిత్సల కోసం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులు, 40 మంది ఉపాధ్యాయులు, 20 మంది ఇతర సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్య క్రమంలో వివేకానంద కరెస్పాండంట్ రాంకుమార్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకొని రిపోర్టును కలెక్టర్ కార్యాలయంలో అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యల గురించి జిల్లా అదనపు కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించి ఆ నివేదికను కలెక్టర్ కార్యాలయంలో అంద చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 96 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టింది కొండంత.! వేసింది గోరంత.!!

**- ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండానే చెట్లు నరికివేత.**

**- 20వేల జరిమాన వేసిన ఆగని దళారులు.**

కొండాపూర్ మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండానే చెట్లను నరికి వేస్తున్నారు అనే కథనం డిసెంబర్ 30వ తేదీలో సూర్య దినపత్రిక లో ప్రచురించిన కథనంపై సంగారెడ్డి ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని అనుమతు లేకుండా చెట్లను నరుకుతున్న వారిపై 20 వేల రూపాయలు జరిమాన విధించి ఇకపై అనుమతులు లేకుండా చెట్ల నరికినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ 150 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములో ముబారక్పూర్ గ్రామానికి వెళుతుండగా సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వేప చెట్లను నరుకుతున్న విషయం గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ అధికారులు తనిఖీ చేశారు. ఫారెస్ట్ అధికారి వివరణ పత్రికలో వచ్చిన సమాచారం మేరకు దర్యాప్ చేసి 20 వేల రూపాయలు జరిమానా విధించాము. ఇకపై సంగారెడ్డి జిల్లాలో ఎక్కడ కూడా మాకు అనుమతి లేదు చెట్లు నరకము అని తెలిపారు అన్నారు. నిర్లక్ష్యం వహించి తిరిగి నరికిన వారిపై మంగళవారం విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నరు.



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎలాంటి సమస్య ఉన్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ని ఆశ్రయించాలి..**

**-లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా సెక్రెటరీ స్వాతి రెడ్డి**

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే చోట అనేకమంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని, వాటిపై ధైర్యంగా పోరాడాలని సూచించారు. ఆడవారికి ఎవరు ఇబ్బందులు కలిగించిన పుట్టినిల్లు అయినా, మెట్టినిల్లు అయినా, గృహహింస ఎక్కడ జరిగిన కేసు వేయవచ్చని, అది క్రిమినల్ కేసుగా నమోదు అవుతుందని అన్నారు. పని కోసం వెళ్లిన ప్రాంతంలో కూడా అనేకమంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎవరికైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆశ్రయించాలని సూచించారు. తాము కౌన్సిలింగ్ నిర్వహించి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అప్పటికీ న్యాయం జరగనప్పుడు సరైన న్యాయ సలహాలు అందిస్తామని, 15100 నెంబర్ కు ఫోన్ చేసి కావాల్సిన న్యాయ సలహాలు సూచనలు పొందవచ్చు అన్నారు. ఆడవారికి




పూర్తిగా ఆ సేవలు ఉచితమని, వేరే వాళ్లకు మాత్రం నిబంధనలు పాటిస్తూ సలహాలు అందిస్తామన్నారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడితేనే తమ వంతుగా తాము సహాయం అందిస్తామని సూచించారు. సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతూ మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వాలని, అన్నివేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాసరావు, రూరల్ పోలీస్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టోద్దు

సిద్ధిపేట రూరల్,మేజర్ న్యూస్: కోంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైన తప్పుడు కేసులు పెట్టడం తగదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య లు అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అద్యక్షుడు శాతరాజుపల్లి ఆంజనేయులు తో కలసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం అడ్డం పెట్టుకొని పోలీస్ స్టేషన్ల లో తప్పుడు పిటిషన్లు ఇస్తున్నారని, అది తగదన్నారు.రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మీకు తగిన గుణపాఠం చెబుతామని,ఇప్పటికైనా మీ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.








## స్కూల్ బస్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

పుల్కల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మిన్పూర్ గ్రామ శివారులో ఎమ్మెన్నార్ స్కూల్ బస్ ఎదురుగా వస్తున్న స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని ఢి కొట్టడం వల్ల మిన్పూర్ తండాకు చెందిన బానోవత్ ప్రకాష్ తండ్రి సంగ్య నాయక్ వయసు 33 సంవత్సరాలు తీవ్ర గాయాలు అయ్యాయి అక్కడ చేరుకున్న పోలీసులు 108 సహాయంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మిగతా విషయాలు తెలియాల్సి ఉంది.

## సమస్యల పరిష్కారంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నేటి దినపత్రిక సూర్య

### జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

**నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ ఆవిష్కరణ**



జిన్నారం మేజర్ న్యూస్:మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్నంగా పత్రిక రూపాంతరం చెందుతూ అటు ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్యను మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ప్రశంసించారు. సోమవారం బొల్లారంలో నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి పత్రిక యాజమాన్యానికి పాఠకులకు జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య జర్నలిస్ట్ చంద్రశేఖర్ బాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదగిరి , మాజీ వార్డు సభ్యురాలు శారద, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూర్ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**దర్శించుకున్న మైనంపల్లి హన్మంత్ రావు, 'కాట దంపతులు'**



రామచంద్రాపురం మేజర్ న్యూస్: తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో కొల్లూర్ గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక లాభాలు కోసం ఆయిల్ ఫామ్ పంటను వేసుకోండి - డాక్టర్ రంగనాయకులు



రేగోడు మేజర్ న్యూస్: రైతులు అధిక లాభాల కోసం ఆయిల్ పామ్ పంటను వేసుకోవాలనిరాష్ట్ర ఆయిల్ పామ్ టెక్నీకల్ సలహాదారు డాక్టర్ రంగనాయకులు అన్నారు. స్థానిక రైతు వేదికలో సోమవారం రైతులకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా మొక్కలపై రాయితీలో పాటు నాలుగేళ్ళ పాటు తోట నిర్వహణ, అంతర పంటల సాగు రాయితీ కలిపి రూ 28,450 సొమ్మును రైతుల ఖాతాలో జమచేస్తారన్నారు. 2024 2025 సంవత్సరానికి గానూ జిల్లాకు సుమారు రెండువేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రణాళిక చేసినట్లు వివరించారు. అనంతరం మండల పరిధిలోని ప్యారారం గ్రామంలో పండిస్తున్న నర్సింగ్ రావు రైతుయొక్క భూమిలో పండిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించి తగుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో జావీద్, ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణ, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మండల బి ఆర్ యెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య, మాజీ ఎంపిటిసిలు గాండ్ల నర్సింలు, నాగిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్ ,రైతులు ,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ....

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రావు.

రామాయంపేట మేజర్ న్యూస్: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం నాడు రామాయంపేట మండల%శీ% లో సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు గా ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలను ఆయన పరామర్శించి ఓదార్చారు.. అనంతరం ఆయన అక్కడి నుండి నస్కల్ గ్రామానికి చేరుకున్నారు. సీనియర్ జర్నలిస్టు పాతూరి రమేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రోహిత్ రావు పరామర్శించి వెళ్లారు. తర్వాత అక్కడి ఉండి నేరుగా రామాయంపేట మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చేరుకున్నారు అక్కడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజం చంద్రం ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. అనంతరం ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పార్టీకి చెందిన ఆంజనేయులు మృతి చెందగా ఎమ్మెల్యే రోహిత్ రావు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్త పల్లె భరత్ తన ఇంటికి రావాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ను కో రగా, ఆయన సానుకూలంగా స్పందించి భరత్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అంతకుముందు ఎమ్మెల్యే రోహిత్ రావు నిజాంపేట, రామయంపేట, అక్కన్నపేట గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద చెక్కులను అందజేశారు.. ఎమ్మెల్యే రోహిత్ రావు వెంటటీపీసీసీ కర్యాదర్శి చౌదరి



సుప్రభాత్రా రావు రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, అల్లాడి వెంకటి, వై రమేష్ రెడ్డి, బండారి మహేందర్ రెడ్డి, చెప్పెట ముత్యంరెడ్డి, కోనాపూర్ సాగర్, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ లు దేమ్ యాదగిరి, సుందర్ సింగ్, నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు రావి పల్లి అమరసేనా రెడ్డి, ఎదగని వెంకటేశంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. నిజాంపేటలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజు గౌడ్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు పూల మొక్కను అందజేశారు.. రెండు మండలాల్లో ఎమ్మెల్యే రోహితరావ్ పర్యట న దరిమెల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు..

# నూతన చర్చి ప్రారంభోత్సవం



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతితులగా పాస్టర్ జేబు రాజు పాస్టర్ ప్రసాద్ రావులు నూతన చర్చిని ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు నిత్యం ప్రజలు దేవుడి యందు భయభక్తులు కలిగి యుండి సత్ప్రవర్తన దైవభక్తి చర్చి అనే దేవాలయం ద్వారా నేర్చుకోవాలి అన్నారు శాంతి ప్రేమ కరుణ దయ ఏసుప్రభు ఈ లోకానికి ఏ విధంగా ఉండాలో నేర్పించాడని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల రవి ప్రభుదాస్ రత్నయ్య పోచయ్య పెంటయ్య భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్సై పోచయ్య



రేగోడు మేజర్ న్యూస్: వాహనదారులకు 33వా రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రమైన రేగోడు బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద ఎస్సై పోచయ్య వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన తగు ధ్రువపత్రాలు వెంట ఉండాలని ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, పరిమితికి మించిన ప్యాసింజర్స్, పరిమితికి మించిన అధిక లోడుతో వాహనాలు నడిపిన, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన, నిబంధనలను ఉల్లంఘించిన చర్యలు తప్పవని వాహనదారులకు, ప్రజలకు ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, వాహనదారులు, ప్రజలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫార్మేషన్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని కాంజీపూర్ రోడ్డు వయ వెంకటేశ్వర దేవాలయం దగ్గర నుండి నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో డిఎస్పి కార్యాలయం నిజాంపేట్ రొడ్డును కలిపే బైపాస్ రోడ్డు ను సోమవారం శంకుస్థాపన చేసి ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రయాణికులకు కూడా ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి అని ప్రజలకు కూడా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం సులభవంతం అయితుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితమే టి యు ఐ ఎఫ్ డి సి ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మరియు ఈ రోడ్డు కొరకు భూమిని ఇచ్చినందుకు రైతులకు మరియు ఈ ప్రాంత ప్రజలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు కోసం భూమిని ఇచ్చిన రైతులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మరియు హనుమా%శీ%డ్లు,రాజేష్ చౌహన్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం,సయ్యద్,నర్సింలు, మరియు తాహెర్




మండలాధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీ లు,బొడ్డు అంజయ్య,జీవన్,మేకల శ్రీనివాస్,అవుసలి విఠల్,మొగులయ్య,మహేష్, బమ్మయ్య, శెట్టి శంకర్,దారం శేకర్, వీర్ శెట్టి,మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డు నిర్మాణం కూల్చివేత

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించిన మున్సిపల్ యంత్రాంగం

### అక్రమ షెడ్డును నేలమట్టం చేసిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది



జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం పారిశ్రామికవాడలో అక్రమ నిర్మాణాలు జరిగినా కన్నెత్తి చూడని మున్సిపల్ యంత్రాంగం శీర్షికన ఈనెల 4వ తేదీన నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం ఎన్రిచ్ ఏరియాలోని సర్వేనెంబర్ 81, 84 వింధ్య ఆర్గానిక్ పరిశ్రమ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న షెడ్డు నిర్మాణాన్ని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పవన్ కుమార్ ఆధ్వర్యంలో బృందం ఆధ్వర్యంలో జెసిబి తో కూల్చివేతలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న సేవ ట్రస్ట్ రాష్ట్ర స్థాయి సేవా అవార్డు కు ఎంపికైన గాండ్ల నరసింహులు ముదిరాజ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బషీరబాగ్ ప్రెస్ క్లబ్ చైతన్య వేదికగా పండుగ సాయన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా అవార్డుకు ఎంపికైన నారాయణఖేడ్ నియోజకవర్గ ముదిరాజ్ కన్వీనర్ గాండ్ల నర్సింలు ముదిరాజ్ కి ముదిరాజ్ సంఘం ఎన్నారై కోఆర్డినేటర్ తోడేటి సత్యం ముదిరాజు మరియు రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన వెంకటరమణ చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ బహుజన నాయకుడు పోరాటయోధుడు అవార్డు తీసుకున్న సందర్భంగా చైతన్య వేదిక టీం సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము యువత చైతన్యవంతమై రాజకీయం వైపు ముందుకు సాగాలని మహిళలు కూడా పండుగ సాయన్న స్ఫూర్తిని తీసుకొని చైతన్యం కావాలని తోడేటి సత్యం ముదిరాజ్ తెలియజేశారు పండుగ సాయన్న పురస్కారం తీసుకున్న ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం కావాలని రాజ్యాధికారంలో మన వాట కోసం పోరాటం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా గాండ్ల నరసింహులు ముదిరాజ్ మాట్లాడుతూ రాజధాని లోనే కాకుండా ప్రతి గ్రామము నుండి మండలాల



నుండి జిల్లాల నుండి ముదిరాజ్ చైతన్యమై యువత ముందుకు వస్తే ప్రతిదీ సాధిస్తామని మన హక్కులను సాధించడానికి యువత చైతన్యం కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న ట్రస్ట్ బృందం తదితరులు పాల్గొన్నారు.